క్లుప్తంగా

బాలుడి అదృశ్యం


మణికృష్ణ (ఫైల్)

కామారెడ్డి క్రైం: కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన ఒంటెద్దు మణికృష్ణ అనే 14 ఏళ్ల బాలుడు అదృశ్యమైనట్లు దేవునిపల్లి ఎస్సై ప్రసాద్ తెలిపారు. చిన్న మల్లారెడ్డికి చెందిన కవిత, చిన్నాలకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. మణికృష్ణ తన చెల్లెలితో గొడవ పడుతుండగా తల్లిదండ్రులు వారించారు. తర్వాత వారు పనులకు వెళ్లి సాయంత్రం వచ్చి చూడగా కొడుకు లేకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బోరు బావి విషయంలో గ్రామాల మధ్య వివాదం



భిక్కనూరు: మండలంలోని పెద్దమల్లారెడ్డి, కంచర్ల గ్రామల ప్రజల మధ్య బోరు బావి విషయంలో వివాదం తలెత్తడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు మంగళవారం బోరు బావిని తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఇరుగ్రామాల ప్రజలు సమన్వయంతో ఉండాలని మండల పంచాయతీ అధికారి ప్రవీన్‌కుమార్ పేర్కొన్నారు. ఆయన వెంట పెద్దమల్లారెడ్డి పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, రెవెన్యూ సిబ్బంది, పోలీసులు ఉన్నారు.

చిల్డ్రన్ పార్కు పనులు వేగవంతం

బాన్సువాడ : బాన్సువాడలో నూతనంగా నిర్మిస్తున్న చిల్డ్రన్ పార్కు పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన పార్కులో జరుగుతున్న పనులను పరిశీలించారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కృషి వల్ల చిల్డ్రన్ పార్కు నిర్మాణానికి రూ. 4 కోట్లు మంజూరయ్యాని తెలిపారు. కమిషనర్ రమేష్, నాయకులు నార్ల ఉదయ్, యూనుస్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

నిజాంసాగర్: మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ సూచించారు. మండలంలోని మహమ్మద్ నగర్ గ్రామంలో మంగళవారం 23 మహిళా సంఘాలకు రూ. 12 లక్షల వడ్డీ రాయితీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దఫేదార్ విజయ్‌కుమార్, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

మజీద్ అభివృద్ధికి నిధులు మంజూరు

భిక్కనూరు: మండల కేంద్రంలోని మజీద్ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ రూ. 3.96 లక్షల చెక్కును మంగళవారం మజీద్ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాలిరెడ్డి, జెడ్పీటీసీ పద్మనాగభూషణం గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహరెడ్డి, మాజీ సర్పంచ్ నాగభూషంగౌడ్, మజీద్ కమిటీ ప్రతినిధులు సర్దార్‌ఖాన్, సిరాజ్, అజహర్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలి



లింగంపేట: గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాలను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని మోతె గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు కోసం భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రంథాలయానికి కావాల్సిన సామాగ్రిని పంచాయతీలు సమకూర్చుకోవాలని సూచించారు. శిక్షణ కలెక్టర్ శివేంద్రప్రతాప్, సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి, ఎంఈవో రామస్వామి, పంచాయతీ అధికారి ప్రభాకరచారి ఉన్నారు.

రుణాల రికవరీ పూర్తి

బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లంలో పెండింగ్‌లో ఉన్న నాబార్డు రుణాలను పూర్తిగా రికవరీ చేశామని తహసీల్దార్ గంగాధర్, నాబార్డు ఏజీఎం నాగేష్ తెలిపారు. రుణాలు చెల్లించిన వారికి భూమి తనఖాకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. రైతులు రుణాలను సకాలంలో చెల్లించి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ సరళ, ఎంపీటీసీ శ్రావణి, ఏఎంసీ చైర్మన్ నర్సింహులు, నాయకులు రాజేశ్వర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్ రెడ్డి, సునుగురు సత్యం పాల్గొన్నారు.

రంజాన్ పండుగ.. ప్రత్యేక కానుక

- అన్ని మతాలవారికి ప్రభుత్వం అండ
- పేద ముస్లింలకు దుస్తుల పంపిణీలో ప్రజాప్రతినిధులు

పండుగలను ఉన్నత వర్గాలతో సమానంగా పేదలు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో రంజాన్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం పేద ముస్లింల కోసం సరఫరా చేసిన బట్టలను జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు మంగళవారం పంపిణీ చేశారు.


రాజంపేటలో రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ హన్మండ్లు, తహసీల్దార్ శాంత

బీబీపేట: దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అన్ని మతాలకు చెందిన వారి ముఖ్యమైన పండుగలకు కానుకలను పంపిణీ చేస్తున్నారని జెడ్పీ వైస్ చైర్మెన్ ప్రేమ్‌కుమార్ అన్నారు. మంగళవారం బీబీపేటలో రంజాన్ సందర్భంగా ముస్లింలకు కానుకలో భాగంగా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఆసీఫ్ పాల్గొన్నారు.

రాజంపేట: మండల కేంద్రమైన రాజంపేటలోని తహసీల్దార్ కార్యాలయం ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొండహన్మండ్లు, తహసీల్దార్ శాంత, సర్పంచ్ సౌమ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్వంత రావ్, కో ఆప్షన్ సభ్యులు హైమద్ అలీ, నాయకులు మీర్ ఈర్షద్ అలీ, నల్లవెల్లి అశోక్, చింతల స్వామి, ఎంపీటీసీలు బాల్రాజ్ గౌడ్, సర్మాల రాజు పాల్గొన్నారు.


బీబీపేటలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్..


భిక్కనూరులో..

భిక్కనూరు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ముస్లింలకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గాలిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, జెడ్పీటీసీ పద్మ, సర్పంచ్ తున్కి వేణు, తహసీల్దార్ ప్రేమ్‌కుమార్ ఎంపీడీవో అనంత్‌రావు, విండో చైర్మన్ భూమయ్య, వైస్ చైర్మన్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నాగిరెడ్డిపేటలో..


దోమకొండలో..

దోమకొండ: మండలంలోని పలువురి ముస్లింలకు ప్రభుత్వం సరఫరా చేసిన రంజాన్ కానుకను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద, సర్పంచ్ నల్లపు అంజలి, మాజీ సర్పంచ్ ఐరేని నర్సయ్య, సింగిల్‌విండో చైర్మన్ పన్యాల నాగరాజ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గండ్ర మధుసూధన్‌రావ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట: మండలంలో పలువురు ముస్లింలకు ఎంపీపీ రాజ్‌దాస్, తహసీల్దార్ సయీద్ అహ్మద్ మస్రూర్ రంజాన్ కానుకను పంపిణీ చేశారు. కో–ఆప్షన్ సభ్యుడు షాహిద్ పాష, బీఆర్ఎస్ నాయకులు కిరణ్‌కుమార్, జావీద్ పాల్గొన్నారు.

మాచారెడ్డి: మండల కేంద్రంలో జెడ్పీటీసీ మిన్కూరి రాంరెడ్డి, తహసీల్దార్ సునీత, ఎంపీడీవో బాలకృష్ణ, వైఎస్ ఎంపీపీ నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్‌చంద్రం తదితరులు రంజాన్ కానుక పంపిణీ చేశారు.

దళారులకు విక్రయించి మోసపోవద్దు


బస్వాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్


వాజిద్‌నగర్‌లో ఎమ్మెల్యే హన్మంత్ సింధే..

భిక్కనూరు: రైతులు ధాన్యాన్ని దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సూచించారు. మండలంలోని బస్వాపూర్ గ్రామంలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాలిరెడ్డి, జెడ్పీటీసీ పద్మ, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీ తొగరి సుదర్శన్, డీసీసీబీ డైరెక్టర్ కిష్టగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంత్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ యాదగిరి, సర్పంచ్ మంజుల పాల్గొన్నారు.

బిచ్కుంద: రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే హన్మంత్ సింధే అన్నారు. వాజిద్ నగర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ రైతులు అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. రైతుల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని విధాలుగా ఆదుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్, సర్పంచ్ అనూయ, ఎంపీటీసీ సాయిలు, బీఆర్ఎస్ నాయకులు రాజు, మొగలయ్య, వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో కేంద్రాలు ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి

మాచారెడ్డి: మండలంలోని ఐదు గ్రామాల్లో మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, మిగిలిన అన్ని గ్రామాల్లోనూ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు. వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి అధ్యక్షతన మంగళవారం మండల సమావేశం నిర్వహించారు. పోడు భూములకు పట్టాలను ఇవ్వాలని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. సమావేశంలో జెడ్పీటీసీ మిన్కూరి రాంరెడ్డి, తహసీల్దార్ సునీత, ఎంపీడీవో బాలకృష్ణ, రైతు సమన్వయ సమితి చైర్మన్ బుక్య నర్సింలు, సింగిల్‌విండో చైర్మన్ పూల్‌చంద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లండి

- బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే హన్మంత్ సింధే

మద్నూర్: రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లి వాటి పై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే హన్మంత్ సింధే కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం పెద్ద తడ్గూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయి దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బన్సి పటేల్, శ్రీనివాస్ పటేల్, బస్వరాజ్, విజయ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్ సింధే

సమస్యల పరిష్కారానికి అగ్రి లీగల్ సెల్



సదాశివనగర్: రైతు సమస్యల పరిష్కారం కోసం అగ్రి లీగల్ సెల్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా జడ్జి శ్రీదేవి అన్నారు. మంగళవారం మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి రైతు వేదికలో ఏర్పాటు చేసిన అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ప్రారంభించారు. రైతులు లీగల్ సమస్యల కోసం రైతు వేదిక వద్ద ఉండే లీగల్ సెల్ వాలంటీర్లను సంప్రదించాలని సూచించారు. త్వరలో బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్కుందలలో సెంటర్‌లను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడి జానకి, ఏవో ప్రజాపతి, ఏఈవో శ్రీనివాస్ రెడ్డి, విండో చైర్మన్ మర్రి సదాశివరెడ్డి, ఎంపీటీసీలు సంకరి లక్ష్మి రాజలింగం, ఎడ్ల రేణుకా, వార్డు మెంబర్ మొసర్ల శ్రీకాంత్, నర్సింలు, రాజయ్య తదతరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలకు ఇళ్లు

ఎల్లారెడ్డిరూరల్: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలకు ఇళ్లు నిర్మిస్తామని పీసీసీ కార్యదర్శి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు ఇస్తామని వెల్లడించారు. అదేవిధంగా రైతులకు రూ. 2 లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు. మంగళవారం హాథ్ సే హాథ్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని రుద్రారం, అల్మాజీపూర్, మల్కాపూర్, మత్తమాల, జంగమాయిపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఆయన ఇంటింట ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి, పరంధాములు, చిరంజీవులు, కాశీరాం, అఫీజ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పీసీసీ కార్యదర్శి సుభాష్‌రెడ్డి

సీపీఆర్ ద్వారా వైద్యం అందించాలి

ఎల్లారెడ్డిరూరల్: గుండె పోటు వచ్చిన వ్యక్తికి సీపీఆర్ విధానం ద్వారా వైద్యం అందించాలని మత్తమాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ శరత్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో సీపీఆర్ విధానం గురించి అవగాహన కల్పించారు. గుండె పోటు వచ్చిన వ్యక్తి హృదయంపై రెండు చేతులతో బాగా నొక్కాలని అన్నారు. తక్షణం 108కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నారాయణ, ఎంపీవో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మంకీ ఫుడ్‌కోర్టు పరిశీలన

నస్రుల్లాబాద్: మండలంలోని మైలారంలో ఉన్న పల్లె ప్రకృతి వనం, మంకీ ఫుడ్ కోర్టు లను ఎంపీవో రాము పరిశీలించారు. మొక్కల సంరక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మహేందర్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

కామారెడ్డి టౌన్: కామారెడ్డి పట్టణానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంగళవారం డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు అధ్యక్షతన కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి దాత్రిక సత్యం, ఫిషర్‌మెన్ జిల్లా అధ్యక్షుడు పంపరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


సర్వే వేగవంతం చేయాలి

నాగిరెడ్డిపేట: లక్పతిదీదికి సంబంధించిన సర్వేను వేగవంతం చేసి రెండు రోజుల్లో పూర్తి చేయాలని డీపీఎం వకుల సూచించారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో మంగళవారం సీఏలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలో లక్పతిదీదికి సంబంధించి ఇప్పటివరకు 80 శాతం సర్వే పూర్తి చేశారని, మిగతా 20 శాతం సర్వే రెండు రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేలా తగుచర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు అనువైన ఆదాయ మార్గాలను ఎంపిక చేసి వారికి బ్యాంకు లింకేజీ, శ్రీనిధి ద్వారా రుణాలను ఇప్పించాలన్నారు. మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పించి వివిధ రకాల పనుల ద్వారా ఆదాయ అభివృద్ధికి వీవోఏలు సహకరించాలని సూచించారు. సమావేశంలో మండల సమైక్య అధ్యక్షురాలు సుగంధ, శ్రీనిధి రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, నాగిరెడ్డిపేట ఏపీఎం జగదీష్ కుమార్, సీసీలు నారాయణ, రమేష్, రషీద్, దత్తు, కిషన్, సుజాత, అకౌంటెంట్ రాజు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎం వకుల

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

లింగంపేట: మండల కేంద్రానికి చెందిన 65 మంది పేద విద్యార్థులకు నీటి పారుదల శాఖ అభివృద్ధి కమిటీ సభ్యుడు, హైకోర్టు న్యాయవాది మోహిన్ హమ్మద్ ఖాద్రీ సొంత డబ్బుతో కొనుగోలు చేసిన సైకిళ్లను మంగళవారం పంపిణీ చేశారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సూచించారు. కుల మతాలకు అతీతంగా సేవలు చేయాలని సూచించారు.


సైకిళ్లు పంపిణీ చేస్తున్న న్యాయవాది

కొలతల ప్రకారం పనులు చేయాలి

కామారెడ్డి రూరల్: మండలంలోని రాఘవపూర్‌లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను మంగళవారం ఎంపీడీవో శంకర్‌నాయక్ పరిశీలించారు. పనులు చేసే చోట కూలీలకు తాగునీటి సౌకర్యం, చలువ పందిళ్లు వేయించాలని సిబ్బందికి సూచించారు. కొలతల ప్రకారం పనులు చేసుకుని ప్రభుత్వం అందించే కూలిని పొందాలని సూచించారు. ఆయన వెంట సర్పంచ్ సాగర్‌గౌడ్, గ్రామ కార్యదర్శి సుమేధ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్యామ్ ఉన్నారు.

నాగిరెడ్డిపేట: కొలతల ప్రకారం ఉపాధి పనులు చేయాలని ఎంపీపీ రాజ్‌దాస్, ఎంపీడీవో రఘు సూచించారు. మండలంలోని తాండూర్, అక్కంపల్లి గ్రామశివారుల్లో జరుగుతున్న ఉపాధి పనులను వారు పరిశీలించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు బాల్‌రాజ్, క్రిష్ణవేణి ఉన్నారు.


రాఘవపూర్‌లో కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో

మాచారెడ్డి: మండలంలోని ఘన్‌పూర్‌లో మంగళవారం సర్పంచ్ సల్ల లత ఉపాధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేష్‌యాదవ్, స్థానికులు శ్రీధర్‌రావ్, సుదర్శన్‌గౌడ్, హన్మంత్‌రావ్ పాల్గొన్నారు.

సాదాసీదాగా సమావేశం



కామారెడ్డి టౌన్: కామారెడ్డి బల్దియా సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశం సాదాసీదాగా జరిగింది. బల్దియాలో శానిటేషన్, వాటర్‌వర్క్స్, వీధిదీపాలు, ఔట్ సోర్సింగ్ కార్మికుల కాలపరిమితి పెంపు, నీటి సమస్య, అభివృద్ధి పనులపై చర్చించి వాటికి ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ ఇందుప్రియా, కమిషనర్ దేవేందర్, అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

స్థలం కబ్జా చేస్తే చర్యలు



లింగంపేట: మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయం ముందు గ్రామ పంచాయతీకి చెందిన స్థలాన్ని కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కార్యదర్శి శ్రవణ్‌కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం పంచాయితీ స్థలంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. కొందరు కబ్జా చేసేందుకు మొరం వేసి లేవల్ చేసినట్లు తెలుసుకున్న పంచాయితీ పాలక వర్గం అక్కడ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

ఆధ్యాత్మికం

■ 27 నుంచి బేతాళ స్వామి జాతర

బాన్సువాడ : బాన్సువాడ పట్టణంలో నిర్వహించే బేతాళ స్వామి జాతర 27 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ జంగం గంగాధర్ అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఎడ్ల బండ్లను అలంకరించిన రైతులకు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, గ్రామ పెద్దలు అర్షపల్లి గడిరెడ్డి, అబ్బన్న, శేఖర్‌రెడ్డి, డాకయ్య, నార్ల రవీందర్, సాయిలు, వెంకట్‌రెడ్డి,

■ బసవేశ్వర జయంతిని అధికారికంగా నిర్వహించాలి



బాన్సువాడ : బసవేశ్వర జయంతి వేడుకలను ఈ నెల 23న ప్రభుత్వం ఆధికారికంగా నిర్వహించేలా కృషి చేయాలని మంగళవారం బాన్సువాడలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు వీరశైవలింగాయత్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు డిగంబర్, సభ్యులు వీరప్ప, శ్రీనివాస్, సుభాష్ ఉన్నారు.

■ 21 నుంచి ధ్యాన శిబిరం



కామారెడ్డి రూరల్: ఈ నెల 21 నుంచి 23 వరకు జరిగే ధ్యాన శిబిరం వాల్ పోస్టర్‌ను ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆవిష్కరించారు. పట్టణంలోని శిశు మందిర్ హై స్కూల్ ఆవరణలో ఉదయం 6 నుంచి ఏడు గంటల వరకు ధ్యాన శిబిరం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు నిట్టు వేణుగోపాల్ రావు, ధ్యాన శిబిరం ప్రతినిధులు భానుమతి, బాల్ రెడ్డి, లక్ష్మి, శిరీష, సురేందర్, నగేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

ముస్లింలకు ఇఫ్తార్ విందు

నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ మండల కేంద్రంలో సోమవారం రాత్రి ముస్లింలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే హన్మంత్ సింధే పాల్గొన్నారు. రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలు పాటిస్తున్న వారికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

చలివేంద్రం ప్రారంభం

లింగంపేట: మండల కేంద్రంలో తెలంగాణ నీటిపారుదల అభివృద్ధి కమిటీ సభ్యుడు ప్రముఖ న్యాయవాది మోహిన్ హమ్మద్ ఖాద్రీ మంగళవారం చలివేంద్రం ప్రారంభించారు.

రోడ్లపై ధాన్యం ఆరబోస్తే చర్యలు

నిజాంసాగర్(జుక్కల్): రహదారులపై ధాన్యాన్ని ఆరబోస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగగోని రాజు రైతులకు సూచించారు. మండల కేంద్రంలో ఆయన రైతులతో సమావేశం నిర్వహించారు.

అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి

లింగంపేట: మండలంలోని భవానిపేట ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు జబ్బార్ (30) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. బాన్సువాడ మండలం కొయ్యగుట్టకు చెందిన జబ్బార్ భవానిపేటలో హిందీ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు.

వైకుంఠ రథం వితరణ

సదాశివనగర్: మండలంలోని పద్మాజీవాడి గ్రామంలో స్ఫూర్తి సేవా సమితి సభ్యులు వైకుంఠ రథాన్ని వితరణ చేశారు. రథాన్ని సర్పంచ్ మడిపెద్ది కవితకు అందజేశారు. ఉప సర్పంచ్ రజీయొద్దిన్, వీడీసీ చైర్మన్ రఫిక్, స్ఫూర్తి సేవా సమితి సభ్యులు మంత్రి రాజు, నరేందర్, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, మోహన్ రావ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కామారెడ్డి రూరల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేపట్టక ముందే ప్రభుత్వం తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని దివ్యాంగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జంగం శ్రీశైలం ప్రభుత్వాన్ని కోరారు.

గర్భిణులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ

పెద్దకొడప్‌గల్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ ఉమాకాంత్ ఆధ్వర్యంలో గర్భిణులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేశారు. గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. సూపర్‌వైజర్ వితబాయి, వైద్య సిబ్బంది సంగమేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

23 నుంచి క్రికెట్ పోటీలు

రాజంపేట: మండల కేంద్రంలో ఈ నెల 23 నుంచి డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తమ్మల మహేష్ పంతులు తెలిపారు. 22లోగా టీమ్‌ల వారీగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. 8008398324, 9848481046 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

చెక్కుల పంపిణీ

పిట్లం: మండలంలోని పలువురి లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు విజయ్, జొన్న శ్రీనివాస్‌రెడ్డి, నర్సాగౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్‌లో ఎమ్మెల్యే హన్మంత్ సింధే పలువురికి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు యశోధ, జెడ్పీటీసీ లక్ష్మిబాయి తదితరులు పాల్గొన్నారు.